# ముగిసిన వర్క్‌షాప్

వేటపాలెం : పారిశ్రామిక రంగంలో ఉత్పాదనలను క్రమబద్ధీకరణ చేసేందుకు స్కాడా నైపుణ్యత దోహదపడుతుందని సీనియర్ సైంటిస్ట్ ఎస్‌కే ఖాసిమ్ అన్నారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో, బీటెక్ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా పీఎల్‌సీ, స్కాడాపై జరుగుతున్న వర్క్‌షాప్ మంగళవారంతో ముగిసింది. ఈవర్క్‌షాప్‌లో ఖాసిం బీటెక్ విద్యార్థులకు పీఎల్‌సీ, స్కాడా అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్‌లు వన మారామకృష్ణారావు, లక్ష్మణరావు ఖాసింను జ్ఞాపికతో సత్కరించారు. ప్రిన్సిపాల్ రవికుమార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.